02-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - కొత్త ప్రపంచం కొరకు తండ్రి మీకు అన్నీ కొత్త విషయాలను వినిపిస్తారు, కొత్త మతాన్ని ఇస్తారు, కావున వారి గతి-మతి అతీతమైనవి అని గానం చేయబడుతుంది"

ప్రశ్న:- దయార్ద్ర హృదయుడైన తండ్రి పిల్లలందరినీ ఏ విషయంలో అప్రమత్తం చేసి ఉన్నతమైన భాగ్యాన్ని తయారుచేస్తారు?

జవాబు:- బాబా అంటారు - పిల్లలూ, ఉన్నతమైన భాగ్యాన్ని తయారుచేసుకోవాలంటే సేవ చేయండి. కేవలం తినడము మరియు పడుకోవడమే అయితే, సేవ చేయకుండా ఉన్నట్లయితే ఉన్నతమైన భాగ్యాన్ని తయారుచేసుకోలేరు. సేవ చేయకుండా తినడము తప్పు, కావున బాబా అప్రమత్తం చేస్తారు. మొత్తం ఆధారమంతా చదువుపైనే ఉంది. బ్రాహ్మణులైన మీరు చదవాలి మరియు చదివించాలి, సత్యమైన గీతను వినిపించాలి. తండ్రికి మీపై దయ కలుగుతుంది, కావుననే ప్రతి విషయాన్ని అర్థం చేయిస్తూ ఉంటారు.

పాట:- ఏనాటి నుండైతే మీరూ, మేమూ కలుసుకున్నామో... (జిస్ దిన్ సే మిలే హమ్ తూమ్...)

ఓం శాంతి. ఆత్మిక తండ్రి అర్థం చేయిస్తారు. ఎప్పుడైతే పిల్లలకు అనంతమైన తండ్రి లభిస్తారో, అప్పుడు వారు ప్రతి విషయము కొత్తది వినిపిస్తారు, ఎందుకంటే ఈ తండ్రి కొత్త ప్రపంచాన్ని స్థాపన చేసేవారు. మనుష్యులైతే ఇటువంటి కొత్త విషయాలను వినిపించలేరు. ఏ తండ్రినైతే హెవెన్లీ గాడ్ ఫాదర్ అని అంటారో, ఆ అనంతమైన తండ్రి స్వర్గ స్థాపన చేసేవారు. నరకాన్ని స్థాపన చేసేది రావణుడు. 5 వికారాలు స్త్రీలోనివి, 5 వికారాలు పురుషునిలోనివి, అది రావణ సాంప్రదాయము. కావున ఇది కొత్త విషయాన్ని వినిపించినట్లే కదా! స్వర్గాన్ని తయారుచేసేవారు పరమపిత పరమాత్మ, వారిని రాముడు అని అంటారు. నరకాన్ని తయారుచేసేది రావణుడు, అతని చిత్రాన్ని తయారుచేసి ప్రతి సంవత్సరము కాలుస్తారు. ఒకసారి కాలిపోతే ఇక మళ్ళీ అతని దిష్టిబొమ్మ కనిపిస్తుందా. ఆ ఆత్మ వెళ్ళి మరొక శరీరాన్ని తీసుకుంటుంది. రూపురేఖలు మొదలైనవన్నీ మారిపోతాయి. ఇక్కడైతే రావణుడికి అవే రూపురేఖలను ప్రతి సంవత్సరం తయారుచేస్తారు మరియు కాలుస్తారు. నిజానికి ఎలాగైతే నిరాకారుడైన శివబాబాకు ఎటువంటి రూపురేఖలు ఉండవో, అలాగే రావణునికి కూడా ఏ రూపురేఖలు ఉండవు. రావణుడు అనగా వికారాలు. తండ్రి ఇది అర్థం చేయిస్తారు. మనుష్యులు భక్తి మార్గంలో ఏం కోరుకుంటారు? భగవంతుడు భక్తి ఫలాన్ని ఇచ్చేందుకు లేక రక్షించేందుకు వస్తారు ఎందుకంటే భక్తిలో దుఃఖము ఎంతగానో ఉంటుంది. సుఖము అల్పకాలిక క్షణభంగురమైనదిగా ఉంటుంది. భారతవాసులది పూర్తి దుఃఖభరితమైన జీవితము. ఎవరి బిడ్డ అయినా చనిపోతే, ఎవరైనా దివాలా తీస్తే వారి జీవితము దుఃఖితముగా ఉంటుంది కదా. అందరి జీవితాలను సుఖవంతముగా చేసేందుకు నేను వస్తాను అని తండ్రి అంటారు. తండ్రి వచ్చి కొత్త విషయాన్ని తెలియజేస్తారు, నేను స్వర్గ స్థాపన చేసేందుకు వచ్చాను అని అంటారు. అక్కడ మీరు వికారాలలోకి వెళ్ళరు. అది నిర్వికారీ రాజ్యము, ఇది వికారీ రాజ్యము. ఒకవేళ మీకు స్వర్గ రాజ్యం కావాలంటే దానిని ఆ తండ్రే స్థాపన చేస్తారు. నరకపు రాజ్యాన్ని రావణుడు స్థాపన చేస్తాడు. మరి మీరు స్వర్గంలోకి వెళ్తారా? వైకుంఠపు మహారాజు, మహారాణులుగా, విశ్వాధిపతులుగా అవుతారా? అని తండ్రి అడుగుతారు. ఇవి ఏ వేద శాస్త్రాల విషయాలు కావు. తండ్రి ఈ విధంగా రామ-రామ అని అనమని లేక ప్రతి ముంగిట తిరగమని, మందిరాలు, తీర్థాలు మొదలైనవాటికి వెళ్ళమని, లేక గీత, భాగవతము మొదలైనవాటిని కూర్చొని చదవమని ఏమీ చెప్పరు. సత్యయుగంలోనైతే శాస్త్రాలు ఉండవు. మీరు ఎన్ని వేద-శాస్త్రాలు మొదలైనవి చదివినా, యజ్ఞాలు, జపాలు, దాన-పుణ్యాలు మొదలైనవి చేసినా - ఇవన్నీ ఎదురుదెబ్బలు తినడమే, వీటి ద్వారా ప్రాప్తి ఏమీ ఉండదు. భక్తి మార్గంలో లక్ష్యము-ఉద్దేశ్యము అంటూ ఏమీ లేదు. నేను మిమ్మల్ని స్వర్గానికి యజమానులుగా తయారుచేసేందుకు వచ్చాను. ఈ సమయంలో అందరూ నరకవాసులుగా ఉన్నారు. ఎవరినైనా నీవు నరకవాసివి అని అన్నట్లయితే డిస్టర్బ్ అవుతారు. నిజానికి నరకం అని కలియుగాన్ని మరియు స్వర్గం అని సత్యయుగాన్ని అంటారని మీకు తెలుసు. తండ్రి వైకుంఠ రాజ్యాధికారాన్ని తీసుకొని వచ్చారు. స్వర్గానికి అధిపతులుగా అవ్వాలనుకుంటే తప్పనిసరిగా పవిత్రముగా అవ్వాలి అని వారు అంటారు. ముఖ్యమైన విషయమంతా పవిత్రతదే. ఎంతోమంది మనుష్యులు మేము పవిత్రంగా ఎప్పటికీ ఉండలేము అని అంటారు. అరే, స్వర్గంలోకి వెళ్ళేందుకు మిమ్మల్ని పావనంగా తయారుచేస్తారు. మొదట తిరిగి శాంతిధామానికి వెళ్ళి ఆ తర్వాత స్వర్గంలోకి రావాలి. దేహాన్ని వదిలి అశరీరిగా అయి వెళ్ళాలి, కావుననే

దేహాభిమానాన్ని తెంచండి అని అన్ని ధర్మాలవారికి చెప్తారు. నేను క్రిస్టియన్ ను, బౌద్ధుడిని... ఇవన్నీ దేహపు ధర్మాలే. ఆత్మ అయితే స్వీట్ హోమ్ లో (మధురమైన ఇంటిలో) ఉంటుంది.

మరి తిరిగి ముక్తిధామంలోకి వెళ్తారా? అని ఇప్పుడు తండ్రి అడుగుతారు. అక్కడ మీరు శాంతిలో ఉంటారు. మీరు తిరిగి ఎలా వెళ్ళగలరో చెప్పండి? తండ్రినైన నన్ను మరియు మీ స్వీట్ హోమ్ ను స్మృతి చేయండి. దేహపు ధర్మాలన్నింటినీ విడిచిపెట్టండి. మీరు మామయ్య, మీరు పెదనాన్న, మీరు చిన్నాన్న... ఈ దేహపు సంబంధాలన్నింటినీ విడిచిపెట్టండి. స్వయాన్ని దేహీగా భావించండి. నన్ను స్మృతి చేయండి. ఇదే శ్రమ, నేను ఇంకేమీ వినిపించను. శాస్త్రాలు మొదలైనవి ఏవైతే చదివారో వాటన్నింటినీ వదిలేయండి. నేను కొత్త ప్రపంచము కొరకు మీకు కొత్త మతాన్ని ఇస్తాను. ఈశ్వరుని గతి-మతి అతీతమైనవి అని అంటారు కదా. ముక్తినే గతి అని అంటారు. తండ్రి కొత్త విషయాన్ని వినిపిస్తారు కదా. మనుష్యులు కూడా ఎప్పుడైతే వింటారో అప్పుడు ఇవన్నీ కొత్త విషయాలు అని అంటారు. శాస్త్రాల విషయమేదీ లేదు. నిజానికి ఇది గీత విషయమే కానీ మనుష్యులు గీతను కూడా ఖండితం చేసేసారు. నేను గీతా పుస్తకము మొదలైనవేమీ చేతిలోకి తీసుకోలేదు. అవన్నీ తర్వాత తయారవుతాయి. నేనైతే మీకు జ్ఞానాన్ని వినిపిస్తాను. మీరు నా చాలా కాలం తర్వాత కలిసిన పిల్లలు అని ఈ విధంగా ఎప్పుడూ ఎవ్వరూ అనరు. ఈ విధంగా నిరాకారుడైన పరమాత్మయే అంటారు. వారు నిరాకార ఆత్మలతో మాట్లాడుతారు. ఆత్మ వింటుంది, ఈ శరీరం ఇంద్రియాలతో కూడినది. ఈ విషయాన్ని ఎప్పుడూ, ఎవరూ అర్థం చేసుకోరు. అక్కడ మనుష్యులు మనుష్యులకు వినిపిస్తారు, ఇక్కడ పరమాత్మ కూర్చొని ఆత్మలకు వినిపిస్తారు. ఆత్మలమైన మనం ఈ చెవుల ద్వారా వింటాము. పరమపిత పరమాత్మ కూర్చొని అర్థం చేయిస్తారని మీకు తెలుసు. భగవంతుడు ఎలా అర్థం చేయిస్తారు అని మనుష్యులు ఆశ్చర్యపోతారు. వారు శ్రీకృష్ణ భగవానువాచ అని భావిస్తారు. అరే, శ్రీకృష్ణుడైతే దేహధారి. నేను దేహధారిని కాదు, నేను విదేహీని మరియు విదేహీ ఆత్మలకు వినిపిస్తాను. కావున ఈ కొత్త విషయాలను వినడంతో మనుష్యులు ఆశ్చర్యపోతారు. ఏ పిల్లలైతే కల్పం ముందు విని వెళ్ళారో, వారికి చాలా బాగా అనిపిస్తుంది, వారు చదువుకుంటారు, మమ్మా-బాబా అని అంటారు. ఇందులో అంధశ్రద్ధకు సంబంధించిన విషయమేదీ ఉండదు. లౌకిక రీతిలో కూడా పిల్లలు తల్లిదండ్రులను, తల్లి-తండ్రి అని సంబోధిస్తారు. ఇప్పుడు మీరు ఆ లౌకిక తల్లిదండ్రుల స్మృతిని వదిలి పారలౌకిక తల్లి-తండ్రిని స్మృతి చేయండి. ఈ పారలౌకిక తల్లి-తండ్రి మీకు అమృతము ఇచ్చి-పుచ్చుకోవడాన్ని నేర్పిస్తారు. ఓ పిల్లలూ, ఇప్పుడు విషాన్ని ఇచ్చి-పుచ్చుకోవడం వదిలేయండి అని అంటారు. నేను మీకు ఏ శిక్షణనైతే ఇస్తానో అది ఒకరికొకరు ఇచ్చుకున్నట్లయితే మీరు స్వర్గానికి యజమానులుగా అవుతారు. కొద్దిగా విన్నా కూడా స్వర్గంలోకి వచ్చేస్తారు. కానీ ఇతరులను తమ సమానంగా తయారుచేయలేకపోతే వెళ్ళి దాస-దాసీలుగా అవుతారు. దాస-దాసీలలో కూడా నంబరువారుగా ఉంటారు. పిల్లలను సంభాళించే దాస-దాసీలు తప్పకుండా మంచి పదవి కలవారే ఉంటారు. ఇక్కడ ఉండేవారు ఒకవేళ చదవకపోతే దాస-దాసీలుగా అవుతారు. ప్రజలలో కూడా నంబరువారుగా ఉంటారు. ఎవరైతే మంచి రీతిలో చదువుకుంటారో వారు ఎంతో ఉన్నత పదవిని పొందుతారు. ప్రజలలోని షావుకారులకు కూడా దాస-దాసీలు ఉంటారు. మేము ఏ విధంగా తయారయ్యేందుకు యోగ్యులుగా ఉన్నాము? అని ప్రతి ఒక్కరూ తమ ముఖాన్ని చూసుకోవాలి. బాబాను ఒకవేళ ఎవరైనా అడిగినట్లయితే బాబా వెంటనే చెప్తారు. తండ్రికైతే అన్నీ తెలుసు మరియు ఈ కారణంగా మీరు ఈ విధంగా అవుతారు అని నిరూపించి చెప్తారు. ఒకవేళ సరెండర్ (సమర్పణ) చేసినా, దానికి కూడా లెక్కాచారాలు ఉంటాయి. సమర్పణ చేసారు కానీ ఏ సేవను చేయటం లేదు, కేవలం తింటూ-తాగుతూ ఉన్నారు అంటే ఏదైతే ఇచ్చారో అదంతా తిని సమాప్తం చేస్తారు. ఇచ్చింది తినేసారు, సేవ చేయలేదు అంటే వెళ్ళి థర్డ్ క్లాస్ దాస-దాసీలుగా అవుతారు. అయితే, సేవ చేస్తారు మరియు తింటారు, అది సరే. ఒకవేళ వ్యాపారమేమీ చేయటం లేదంటే తింటూ-తింటూ అంతా సమాప్తం చేసేస్తారు, అప్పుడు మరింత భారం పెరుగుతుంది. కొందరు ఇక్కడ ఉంటారు, ఏది పెడితే అది తింటారు. కొందరు ఏమీ ఇవ్వరు కానీ ఎంతో సేవను చేస్తారు, వారు ఉన్నత పదవిని పొందుతారు. మమ్మా ధనాన్ని ఏమీ ఇవ్వలేదు కానీ పదవి చాలా ఉన్నతమైనది పొందారు ఎందుకంటే వారు బాబా యొక్క ఆత్మిక సేవను చేసారు. లెక్క ఉంది కదా. మేమైతే అంతా ఇచ్చేసాము, సమర్పణ అయ్యాము అని చాలామందికి నషా ఉంటుంది. కానీ వారు తింటారు కూడా కదా. బాబా ఉదాహరణలైతే అన్నీ చెప్తారు. సేవ చేయరు, తింటారు మరియు సమాప్తం చేసుకుంటారు. ఎవరైతే పడుకుంటారో వారు పోగొట్టుకుంటారు అని అంటారు కదా. 8 గంటలు సేవ చేయకుండా తినడం తప్పే. కేవలం తింటూ ఉన్నట్లయితే జమ ఏమీ అవ్వదు, అప్పుడిక సేవ చేయవలసి ఉంటుంది. బాబా అయితే అన్ని విషయాలను తెలియజేయాల్సి ఉంటుంది, అందుకే మాకు ఎందుకు చెప్పలేదు? అని ఎవరూ ఇలా అనలేరు. బాబా తన సర్వస్వాన్ని ఇచ్చేసారు మరియు సేవ కూడా చేస్తూ ఉంటారు కావున వారికి ఉన్నత పదవి కూడా ఉంది. సమర్పితమై కూర్చొని తింటూ, సేవ చేయకుంటే ఏమవుతారు? శ్రీమతంపై నడవరు. బాబా విశేషంగా అర్థం

చేయిస్తున్నారు. మళ్ళీ చివర్లో మా పదవి ఇలా ఎందుకు అయిపోయింది అని అనడం కాదు. తండ్రి అర్థం చేయిస్తారు - సేవ చేయకుండా ఉండడం, ఊరికే తింటూ ఉండడం, దాని ఫలితంగా కల్ప-కల్పాంతరాలు ఇలాగే అవుతుంది, అందుకే బాబా అప్రమత్తం చేస్తారు. కల్ప-కల్పాంతరాల కొరకు మా పదవి భ్రష్టమైపోతుంది అని భావించాలి. బాబాకు దయ కలుగుతుంది కావుననే ప్రతి విషయాన్ని అర్థం చేయిస్తారు. సేవ చేయకుంటే ఉన్నత పదవిని పొందలేరు. ఎవరైతే గృహస్థ వ్యవహారంలో ఉంటూ సేవ చేస్తారో, వారి పదవి చాలా ఉన్నతంగా ఉంటుంది.

మొత్తమంతా చదవడంపై మరియు చదివించడంపై ఆధారపడి ఉంది. మీరు బ్రాహ్మణులు, మీరు సత్యమైన గీతను వినిపించాలి. వారు చేతిలో గ్రంథాన్ని పట్టుకుంటారు. మీ చేతిలో ఏమీ లేదు. మీరు సత్యమైన బ్రాహ్మణులు. మీరు సత్యాన్ని వినిపించాలి, సత్యమైన ప్రాప్తిని కలిగించాలి, మిగిలినవారంతా నష్టాన్నే కలిగించారు, అందుకే అదంతా అసత్యము అని వ్రాయబడి ఉంది. బాబా సత్యాన్ని వినిపించి సత్యఖండానికి యజమానులుగా తయారుచేస్తారు. ఇది అర్థం చేసుకోవలసిన విషయము. విశ్వాధిపతులుగా అవ్వడము ఏమైనా తక్కువ విషయమా! వివేకవంతులైన పిల్లలు ఎవరైతే ఉంటారో వారు - మేము బంగారు ఇటుకలతో ఈ విధంగా ఇల్లు నిర్మించుకుంటాము, ఇది చేస్తాము అని ప్లాన్లు తయారుచేస్తూ ఉంటారు. షావుకారు కొడుకు పెద్దవాడు అవుతున్న కొద్దీ - నేను ఇలా చేస్తాను, ఇది తయారుచేస్తాను అని అతనికి ఆలోచనలు నడుస్తాయి. మీరు కూడా భవిష్యత్తులో రాజకుమారులుగా అవుతారు కావున - నేను ఎవ్వరికీ లేనటువంటి ఇలాంటి మహళ్ళను తయారుచేస్తాను అన్న అభిరుచి ఉంటుంది కదా. ఎవరైతే బాగా చదువుకుని, చదివిస్తారో వారికి ఇలాంటి ఆలోచనలు నడుస్తాయి. రాజ్యాధికారమైతే ఉంటుంది కదా. కావున - నేను ఎన్ని మార్కులతో పాస్ అవుతాను అన్న ఆలోచన బుద్ధిలో నడుస్తూ ఉండాలి. ఇది చాలా గొప్ప స్కూలు, ఇందులో లక్షలాది కోట్లాది మంది చదువుతారు, లెక్కలేనంతమంది వస్తారు. ఈ విషయాలన్నింటినీ తండ్రే కూర్చొని అర్థం చేయిస్తారు. భగవంతుడు ఒక్కరే, వారినే మాత-పిత అని అంటారు - వారు వచ్చి దత్తత తీసుకుంటారు. ఇవి ఎంత గుహ్యమైన విషయాలు. ఇది కొత్త స్కూలు, చదివించేవారు కూడా కొత్తవారే. వారు ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు. ఎవరైతే యోగ్యులుగా ఉంటారో, తండ్రిని స్మృతి చేస్తారో వారి జోలి నిండుతుంది. తల్లిదండ్రులను ఎప్పుడూ ఎవరూ మర్చిపోరు. మరి సంగమయుగీ పిల్లలు తండ్రిని ఎలా మర్చిపోగలరు. అచ్ఛా!

ప్రపంచం అలజడిలో ఉంది మరియు పిల్లలైన మీరు మౌనంగా ఉన్నారు. మౌనంలో శాంతి ఉంది, శాంతిలో సుఖముంది. ముక్తి తర్వాత జీవన్ముక్తి ఉంటుంది అని మీకు తెలుసు. పిల్లలైన మీకు కేవలం రెండు పదాలు గుర్తున్నాయి - అల్ఫ్ (భగవంతుడు) మరియు బే (రాజ్యాధికారము). కేవలం ఒక్క భగవంతుడిని స్మృతి చేయడం ద్వారా రాజ్యాధికారం లభిస్తుంది. ఇంకేం మిగిలి ఉంది? ఇక మిగిలింది మజ్జిగే. భగవంతుడు లభించారు అనగా వెన్న లభించింది, మిగిలినదంతా మజ్జిగే. అంతే కదా? మనం మౌనంగా ఉంటాము. మౌనంగా ఉంటూ మనం శ్రీమతంపై నడుస్తామని తెలుసు. కానీ ఆశ్చర్యమేమిటంటే - పిల్లలు భగవంతుడిని కూడా పూర్తిగా స్మృతి చేయరు, మర్చిపోతారు. మాయ తుఫానులు తీసుకొస్తుంది. తండ్రి కూడా మన్మనాభవ, మధ్యాజీభవ అని అంటారు. గీతలో ఈ పదాలు ఉన్నాయి. కావున మీరు గీత వినిపించేవారిని - మన్మనాభవ, మధ్యాజీభవ అంటే అర్థమేమిటి అని అడగాలి. తండ్రి అంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే మీకు రాజ్యాధికారం లభిస్తుంది. దేహ ధర్మాలన్నింటినీ వదిలి దేహీగా అవ్వండి మరియు తండ్రిని స్మృతి చేయండి, అప్పుడు రాజ్యాధికారం లభిస్తుంది. భగవంతుడిని జపించినట్లయితే రాజ్యాధికారం లభిస్తుంది అని గ్రంథ్ లో కూడా చెప్తారు. సత్యఖండం యొక్క రాజ్యాధికారం లభిస్తుంది. మనం ప్రపంచానికి పూర్తిగా అతీతంగా ఉన్నాము - ఈ విధంగా ఇంకెవరూ అనలేరు. తండ్రి మీకు కొత్త విషయాలను వినిపిస్తారు, మిగిలినవారంతా పాత విషయాలనే వినిపిస్తారు. విషయము చాలా సహజమైనది. భగవంతుడికి చెందినవారిగా అయినట్లయితే రాజ్యాధికారం లభిస్తుంది. అయినా కానీ పురుషార్థమైతే చేయవలసి ఉంటుంది. తమ సమానంగా తయారుచేసే సేవను ఎంతగా చేస్తారో అంతగా ఫలం లభిస్తుంది. మనుష్యులకు భగవంతుడు గురించి తెలియదు, అలాగే రాజ్యాధికారం గురించి తెలియదు. రాజ్యాధికారం అనగా రాజ్యాధికారము యొక్క వెన్న. శ్రీకృష్ణుని నోటిలో వెన్నను చూపిస్తారు కదా. మరి తప్పకుండా స్వర్గ స్థాపన చేసేవారే ఆ రాజ్యధికారాన్ని ఇచ్చి ఉంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తిరిగి ఆ స్వీట్ హోమ్ కు (ఇంటికి) వెళ్ళాలి, కావున దేహ ధర్మాలను మరియు సంబంధాలను మరచి స్వయాన్ని దేహీగా భావించాలి. ఇదే అభ్యాసంలో ఉండాలి.

2. తండ్రి యొక్క ఏ శిక్షణలైతే లభించాయో వాటిని ఇతరులకు ఇవ్వాలి, తమ సమానంగా తయారుచేయాలి. 8 గంటలు తప్పకుండా సేవ చేయాలి.

వరదానము:- శుద్ధమైన ఫీలింగ్ ద్వారా ఫ్లూ రోగమును సమాప్తం చేసి వరదానాలతో పాలింపబడే సఫలతామూర్త భవ

పిల్లలూ, సదా శుద్ధమైన ఫీలింగ్ లో ఉండండి అని బాప్ దాదా పిల్లలందరికీ శ్రేష్ఠ మతాన్ని ఇచ్చారు. నేను సర్వ శ్రేష్ఠమైన అనగా కోట్లాదిమందిలో ఏ ఒక్కరిగానో ఉన్న ఆత్మను, నేను దేవాత్మను, మహాన్ ఆత్మను, విశేష పాత్రధారీ ఆత్మను - ఈ ఫీలింగ్ లో ఉన్నట్లయితే వ్యర్థమైన ఫీలింగ్ అనే ఫ్లూ రోగము రాదు. ఎక్కడైతే ఈ శుద్ధమైన ఫీలింగ్ ఉంటుందో అక్కడ అశుద్ధమైన ఫీలింగ్ కలగదు. దీని ద్వారా ఈ ఫ్లూ రోగము నుండి అనగా శ్రమ నుండి రక్షించబడతారు మరియు సదా స్వయాన్ని - మేము వరదానాలతో పాలింపబడుతున్నాము, సేవలో సఫలతను పొందుతున్నాము అన్నట్లుగా అనుభవం చేస్తారు.

స్లోగన్:- సంగమయుగపు మర్యాదా పురుషోత్తములుగా అవ్వడము - ఇదే బ్రాహ్మణ జీవితం యొక్క శ్రేష్ఠ లక్ష్యము.